పేదల ఆరోగ్యానికి ప్రాధాన్యం : ఎమ్మెల్యే

చౌడపూర్ అక్టోబరు11,ప్రభాతవార్త : కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి ప్రాధాన్యం వహిస్తూ పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి తెలిపారు. చాకలిపల్లి తండాకి చెందిన విజయలక్ష్మి అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందు తు న్నది.పేద కుటుంబానికి చెందిన విజయలక్ష్మికి రూ.1లక్ష 75వేల ఎల్ఓసి మంజూరు చేయించి వారి కుటుంబ సభ్యులకు పరిగి ఎమ్మెల్యే చెక్కును అందించారు. మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నరసింహ నాయక్,ఆంజనేయులు పాల్గొన్నారు.
పరిగిలో : పరిగి పట్టణంలోని 3వ వార్డు ఎన్టీఆర్ నగర్‌కి చెందిన తాహిర బేగంకి 35వేల రూపాయల విలువగల సిఎంఆర్ఎఫ్ చెక్కును,మహమ్మద్ తాజూద్దీన్ 60వేల రూపాయలు,శివ కుమారి 60 వేల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో పరిగి పట్టణ ఉపాధ్యక్షుడు, 3వ వార్డు ఇంచార్జీ ఎండి ఏజాజ్,తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరులకు నివాళులు

ఘట్‌కేసర్‌లో పోలీసుఅమరవీరులకు నివాళులు అర్పిస్తున్న సీఐ పరశురాం, ఎస్ఐలు

ఘట్‌కేసర్, అక్టోబర్ 21, ప్రభాతవార్త: శాంతి, భ ద్రతల పరిరక్షణలో పోలీసు అధికారులు తమ ప్రాణా లను అర్పించడం గొప్ప విషయమని ఘట్‌కేసర్ ఇన్స్పె క్టర్ పి.పరశురాం అన్నారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో సోమవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినం నిర్వహించారు. ఈసం దర్భంగా సీఐ పరశురాంతో పాటు ఎస్ఐలు, సిబ్బంది అమరవీరుల చిత్రపటాలకు పూలమాళ వేసి నివాళులు అర్పించారు. పోలీసు అమరుల తా్యగాలు వెలకట్ట లేనివని విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసులకు శ్రధా ంజలి ఘటిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో డిఐ జె.శ్రీనివాస్, ఎస్ఐలు బి.ప్రభాకర్‌రెడ్డి, నర్సింహ్మ, శ్రీకాంత్, శేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

కొర్రి మైసమ్మకు బోనాలు సమర్పించేందుకు వెళ్తున్న మహిళలు

నందిగామలో కొర్రి మైసమ్మకు బోనాలు

నందిగామ, అక్టోబరు 21 ప్రభాతవార్త నందిగామ మండల కేంద్రంలో సోమవారం కొర్రి మైసమ్మకు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు చేసి బోనం నైవేద్యం సమర్పించారు. అమ్మోరు తల్లి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలని వేడుకున్నారు. ఈ వేడుకల్లో వంకాయల నారాణరెడ్డి జిల్లెల్ల వెంకట్‌రెడ్డి వంకాయల రామన్న జిల్లెల్ల బాల్‌రెడ్డి కొమ్ము కృష్ణ ఈట గణేష్ చంద్రపాల్‌రెడ్డి జిల్లెల్ల దామోదర్ రెడ్డి ఎర్ర అంజయ్య గౌడ్ రేగొండ రవీందర్‌రెడ్డి జిల్లెల్ల జనార్దన్‌రెడ్డి జిల్లెల్ల రామ్‌రెడ్డి రేగొండ రవీందర్ రెడ్డి ఏకుల వెంకటయ్య లింగం కొమ్ము వెంకటయ్య జంగ నరసింహులు దేవల్లె శంకరయ్యగౌడ్ దేవల్లె కుమార్‌గౌడ్ చిం చోటి కృష్ణగౌడ్ కమ్మరి కృష్ణ, జాంగారి రాములు, తడకల జంగయ్య, చాకలి బాల్‌రాజ్, చెన్నయ్య మహే ష్ ,బి కృష్ణ టైలర్ కృష్ణ శ్రీకాంత్‌గౌడ్ బీ జంగయ్యగౌడ్ తుమ్మల జగన్ ఏకుల అంజయ్య ఏకుల రవి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగం వెలకట్టలేనిది

జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

పోలీసు అమర వీరుల స్థూపం వద్ద మౌనం పాటిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, పోలీసు అధికారులు, స్తూపం వద్ద పుష్ప గుచ్ఛం ఉంచి నివాళ్ళు అర్పిస్తున్న జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి

వికారాబాద్,అక్టోబరు 21, ప్రభాతవార్త: పోలీసు అమరుల త్యాగాలు వెల కట్టలేనివని, వారి సేవలను గుర్తుంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ పైన్ అన్నారు. పోలీసుల అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యలయంలోని పరేడ్ గ్రౌండ్స్‌లో స్మృతి పరేడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరైన పోలీసు అమర వీరుల స్థూపం వద్ద పుష్పం గుచ్చం ఉంచి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పోలీస్ ఆవరవీరులను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 న పోలీస్ సంస్మరణ దినోత్సవం జరుపుకుం టామని అన్నారు. పోలీస్ శాఖ అధికారులు పండుగల రోజు సైతం విధినిర్వహణలో పాల్గొంటారని, పోలీసు వ్యవస్థ ప్రజల ప్రశాంతత కోసం, వారి ప్రశాంతతను కోల్పోయి సేవలందిస్తున్నందుకు గర్వించాలన్నారు. దేశంలో శాంతి భద్రతలు అదుపులో ఉన్నపుడే ప్రజలు సుఖ శాంతులతో సంతోషంగా ఉంటారన్నారు. జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి మాట్లాడుతూ, దేశాభివృద్ధిలో శాంతి భద్రతలు చాలా ముఖ్యమని, 1959 అక్టోబర్ 21 న ఇండియా చైనాకు మధ్య సియాచిన్ అనే ప్రాంతాన్ని అక్రమంగా ఆక్రమించుకునే దశలో జరిగిన పోరాటంలో పంజాబ్ పోలీసులు విరోచితంగా పోరాడి 21 మంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. వారి స్మారకంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీసు అమరుల దినోత్సవం జరపుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సంధర్భంగా జిల్లాలో పది రోజుల పాటుగా పోలీస్ స్టేషన్ లలో వివిధ కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా ప్రజలు, విధ్యార్థులు, ఇట్టి కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. దేశంలో ప్రజల సంరక్షణ కొరకు ఏడాదిలో 214 మంది పోలీసులు వారి ప్రాణాలను కోల్పోవడం జరిగిందన్నారు. దేశంలో పోలీసుల పాత్ర బలియమైన శక్తి అని, దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరుల ప్రాణ త్యాగాలను గుర్తు చేసుకోవడం ఎంతైనా అవసరం ఉందన్నారు. అనంతరం పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలు ఉంచి నివాళులు అర్పించి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ట్రైనీ కలెక్టర్ ఉమా హారతి, అదనపు కలెక్టర్ సుధీర్, లింగ్య నాయక్, జిల్లా అదనపు ఎస్పీలు రవీందర్ రెడ్డి, మురళీధర్, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

సిఎం కప్ టార్చ్ ర్యాలీలో పాల్గొన్న స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివసేనరెడ్డి, సీనియర్ క్రీడాకారులు మర్రి లక్ష్మారెడ్డి, జిల్లా అధికారి గోపాల్‌రావు

తూంకుంటలో సిఎం కప్ టార్చ్ ర్యాలీ

శామీర్‌పేట, అక్టోబరు 21, ప్రభాతవార్త

స్పోర్ట్సు అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సిఎం కప్ టార్చ్ ర్యాలీ తూంకుంట నుంచి స్పోర్ట్సు స్కూల్ వరకు ర్యాలీ కొనసాగింది. సోమవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ దొంగలమైసమ్మ చౌరస్తాకు (మేడ్చల్ జిల్లాకు) సిఎం కప్ టార్చ్ ర్యాలీ చేరుకుంది. దీంతో ఆ చౌరస్తా నుంచి తూంకుంటలోని తెలంగాణ స్పోర్ట్సు స్కూల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ నెల 3న సిఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా సిఎం కప్ టార్చ్ ర్యాలీ ప్రారంభమై వివిధ జిల్లాల్లో కొనసాగుతూ మేడ్చల్ జిల్లాకు చేరుకోవటంతో జిల్లా యువజన,క్రీడల శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం ర్యాలీ నిర్వహించటం జరిగింది. దీనికి రాష్ట్ర స్పోర్ట్సు అథారిటీ చైర్మన్ శివసేనరెడ్డి విచ్చేసి పాల్గొన్నారు. ఆయనతో పాటు సీనియర్ క్రీడాకారుడు మర్రి లక్ష్మారెడ్డి కూడ పాల్గొన్నారు. ఈ ర్యాలీలో సుమారు 450మంది విద్యార్థులు పాల్గొన్నారు. మేడ్చల్ జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి జి.వి.గోపాల్‌రావు ఆధ్వర్యంలో సిఎం కప్ టార్చ్ ర్యాలీ కార్యక్రమం జరిగింది.

పోలీస్ అమరవీరులకు డిఎస్పి నివాళి

పోలీస్ విజయభాస్కర్‌రెడ్డికి నివాళులర్పిస్తున్న పోలీసు అధికారులు

పరిగి అక్టోబరు21,ప్రభాతవార్త :పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన పోలీస్ విజయభాస్కర్ రెడ్డి విగ్రహానికి డిఎస్పి కరుణాసాగర్ రెడ్డి పూలమాలలు వేసినివాళులర్పించారు.1959 అక్టోబరు21న లడఖ్‌లో చైనాసైనికులు జరిపిన ఆకస్మిక దాడిలో ప్రాణాలు కొల్పోయిన పోలీసు అధికారులను గౌరవించేందుకు దేశం పోలీసు స్మారక దినోత్సవాన్ని జరుపుకుంటుంది.డిఎస్పి కరుణ సాగర్ రెడ్డి మాట్లాడుతూ పోలీస్ విధుల్లో మరణించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం అందరి బాధ్యతని మాతృభూమికి,ప్రజలకు రక్షణ కల్పించే పోలీసు సిబ్బంది చేసే సాహసం,త్యాగాన్ని ప్రతి ఒక్క పౌరుడు గౌరవించాలని తెలిపారు.పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్,పోలీస్ సిబ్బంది,పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలు స్ఫూర్తిగా తీసుకోవాలి
కొత్తూర్‌లో కొవ్వొత్తులర్యాలీ

పోలీసు అమరవీరులకు నివాళులర్పిస్తున్న పోలీసులు ప్రజాప్రతినిధులు

కొత్తూర్, అక్టోబరు 21,ప్రభాతవార్త : పోలీసు అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలని స్థానిక నాయకులు దేవేందర్‌యాదవ్, జె సుదర్శన్ గౌడ్ దేవేందర్‌ముదిరాజ్ పిలుపునిచ్చారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ప్లాగ్‌డే) సందర్భంగా కొత్తూర్ పోలీస్‌స్టేషన్ నుంచి జ్యోతిరావు ఫూలే విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎస్సైలు శ్రీనివాస్ మురళి గౌడ్ మున్సిపల్ చైర్‌పర్సన్ బాతూక దేవేందర్‌యాద్ జాండగుడెం సుదర్శన్‌గౌడ్ వీరమోని దేవేందర్ ముదిరాజ్ పోలీసు సిబ్బంది ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పరిరక్షణకోసం నక్సలెట్ల చేతిలో అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని వారి త్యాగాల వల్లనే నేడు సమాజంలో ప్రశాంతత నెలకొందని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాదారం నరసింహగౌడ్ జండగూడెం అనిత శ్రీనివాస్‌గౌడ్ కర్రోల్ల సురేందర్ చిల్కమర్రి నరసింహ బండి శ్రావణ్ చింత తేజేశ్వర్ హసేన్ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం
పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి

కేశంపేట, అక్టోబరు 21,ప్రభాతవార్త : స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం కేశంపేట మండల పరిధిలో బిజెపి కేశంపేట మండల అధ్యక్షుడు రొల్ల రఘురాంగౌడ్ ఆధ్వర్యంలో సుడిగాలి పర్యటన చేశారు. పాపిరెడ్డిగూడ ఇప్పలపల్లి దత్తాయిపల్లి వేములనర్వ చింతకుంటపల్లి గ్రామాలలో మహాసభ్యత్వ నమోదు అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి బూత్‌లో మెజార్టీ సభ్యత్వాలు చేసి నప్పుడే స్థానిక సంస్థల్లో ఎక్కువ స్థానాల్లో వార్డు మెంబర్లు సర్పంచులు ఎంపిటిసిలు జెడ్పిటిసిలు గెలిచే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు మధుసూదన్‌గౌడ్ కర్రెడ్ల నరేందర్‌రెడ్డి కుమ్మరి మహేష్ పర్వతాలు వినయ్‌కుమార్ విగ్నేష్ బిక్షపతి శివకుమార్ పారేశ్ వినయ్ బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

అట్టహాసంగా ప్రమాణ స్వీకారం

రైతు సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత
మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్యగౌడ్

మార్కెట్ కమిటీ చైర్మన్‌ను సన్మానిస్తున్న నాయకులు

కొడంగల్,అక్టోబరు 21ప్రభాతవార్త కొడంగల్ మార్కెట్ కమిటీ పాలక మండలి సభ్యుల ప్రమాణా స్వీకారం అట్టహాసంగా కొనసాగింది.సోమవారం పట్టణంలోని కేఎస్‌వీ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మేన్‌గా రుద్రారం గ్రామానికి చెందిన పట్నం అంబయ్యగౌడ్,వైస్ చైర్మేన్‌గా వేణుగోపాల్‌తో పాటు డైరెక్టర్‌లుగా సత్యనారాయణరెడ్డి,అసీఫ్‌కాన్, సరసింహులు,సేవియానాయక్, రాములు,వెంకట్‌రెడ్డి,చెన్నమ్మ, మల్లికార్జున్, అంజిలయ్య, భాస్కర్‌నాయక్, మహేష్‌కుమార్,శివకుమార్‌లు ప్రమాణాస్వీకారం చేశారు. కార్యక్రమానికి కాంగ్రేస్ మండల పార్టీ అద్యక్షులు నందారం ప్రశాంత్, మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్,మున్సిపల్ చైర్మేన్ ఆర్. జగదీశ్వర్‌రెడ్డిలు హజరై మాట్లాడారు.పార్టీ కోసం కష్టపడిన నాయకులు, కార్యకర్తలకు సీఎం రేవంత్‌రెడ్డి గుర్తించి ప్రాధాన్యత కల్పించడం జరిగిందని తెలిపారు. కార్యర్రకమంలో మార్కెట్ కమిటీ చైర్మేన్ పట్నం అంబయ్యగౌడ్ మాట్లాడుతు సామాన్య కార్యకర్తగా కొనసాగిన తనకు మార్కెట్ కమిటీ పదవితో రైతులకు సేవ చేసే బాగ్యం కల్పించిన సీఎం రేవంత్‌రెడ్డి,కాంగ్రేస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి,పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మేన్,మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.తనపై నమ్మకంతో అప్పగించిన కొడంగల్ మార్కెట్ పదవితో రైతులకు సేవ చేసే భాగ్యం కలిగిందని,కొడంగల్ మార్కెట్‌ను అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మేన్ అంబయ్యగౌడ్,వైస్‌చైర్మేన్ వేణుగోపాల్‌తో పాటు డైరెక్టర్‌లు సత్యనారాయణరెడ్డి,ఆసీఫ్‌ఖాన్‌లను కొడంగల్, బొంరాస్‌పేట్, దౌల్తాబాద్, దుద్యాల మండలాలకు చెందిన కాంగ్రేస్ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు,శాలువాలతో సన్మానించారు. కార్యక్ర మంలో కొడంగల్, మెట్లకుంట పీఏసీఎస్ అద్యక్షులు క ట్కం శివకుమార్‌గుప్త, జయకృష్ణ,వికారాబాద్ జిల్లా గ్రంధాలయ చైర్మేన్ శేరి రాజేష్‌రెడ్డి, నర్సిములుగౌడ్,రాంచంద్రారెడ్డి,వెంకట్రావ్,బోడి వెంకట్‌రెడ్డి, మెరుగు వెంకటయ్య, అవుటి శేఖర్, నాయకులు వెంకట్రాములుగౌడ్, మాజీ సర్పంచ్‌లు సయ్యద్ అంజద్,వెంకట్‌రెడ్డి,శంకర్‌నాయక్, సంజీవరెడ్డి, సాయిలు, అంగడిరైచూర్ బస్వరాజ్,మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్,తార్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు

200 గజాలలో ఏడంతస్తుల భవనాలు
పార్కింగ్ స్థలం లేదు.. డ్రైనేజీ పైప్‌లైన్ లేదు
రోడ్డుపై ఇష్టానుసారంగా నిర్మాణాలు

శంషాబాద్, అక్టోబర్ 21, ప్రభాతవార్త శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి వచ్చే ట్రంపెట్ రోడ్డు పక్కన సామ ఎన్‌క్లేవ్ వెళ్లే దారిలో ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలు జరుగుతుం దన్నాయి. హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి నుంచి శంషాబాద్ మధురానగర్ వైపుకు వెళ్లేందుకు ఉన్న రోడ్డులో సెట్ బ్యాంక్ లేకుండా అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. అసలే ఆ రోడ్డు ఇరుకుగా ఉండడంతో ఓ వాహనం వస్తే మరో వాహనం వెళ్లాడానికి ఇబ్బం దికంగా ఉన్నది. ఇలాంటి రోడ్డులో కేవలం 200 చదరపు గజాలలో ఏడంతస్తుల భవనాలను నిర్మించారు. జోవో నెంబర్111 అమల్లో ఉన్నప్పటికి అక్రమ నిర్మాణదారులు దానిని బేఖాతర్ చేస్తూ హోటళ్లు లాడ్జిల నిర్మాణాలు చేపడుతున్నారు. కనీసం పార్కింగ్ స్థలం కూడా లేకుండా విచ్చలవిడిగా నిర్మాణాలు సాగుతున్నాయి. ఓవైపు త్రిబుల్ వన్‌జోవోలో ఎలాంటి నిర్మాణాలు చేపట్లొద్దని సిఎం రేవంత్‌రెడ్డి పదేపదే హెచ్చ రిస్తున్నా ఇటు మున్సిపాల్ అధికారులు కానీ ఏమాత్రం ఖాతరు చేయడంలేదు అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చివేస్తున్న వీరిలో ఏమాత్రం చలనం కనిపించడం లేదు. కనీసం ద్విచక్ర వాహ నాలు పార్కు చేసే స్థలాన్ని కూడా పార్కింగ్ వదలకుండా 7.8 అం తస్తులు నిర్మిస్తూ ఉండడంవల్ల స్థానికులు తీవ్ర ఆగ్ర హం వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్న మున్సిపల్ అధికారులు ఏమా త్రం పట్టిం చుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. ఇలాంటి భవనాలపై హైడ్రా అధికారులు దృష్టి సారిస్తే ప్రజలకు ఇబ్బందులు తొలుగుతాయని అంటు న్నారు.

ప్రశాంతంగా గ్రూపు-1మెయిన్స్ పరీక్షలు ప్రారంభం

పరీక్షా కేంద్రాలను సందర్శించిన అదనపు కలెక్టర్ రాధికాగుప్తా

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 21, ప్రభాతవార్త

తెలంగాణ పబ్లిక్ సరీస్ కమిషన్ నిర్వహిస్తున్న గ్రూపు-1మెయిన్స్ పరీక్షలు మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో సోమవారం ప్రారంభమైనాయి. జిల్లాలో పరీక్షలు ప్రశాంతంగ కొనసాగాయి. పరీక్షా కేంద్రాలను మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్లు రాధికాగుప్తా, విజయేందర్‌రెడ్డిలు వేరు వేరుగా పరీక్షా కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. మేడ్చల్ జిల్లా కూకట్‌పల్లి, బాచుపల్లి, చింతల్, దూలపల్లి ప్రాంతాల్లో ఉన్న పరీక్షా కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా సందర్శించి పర్యవేక్షించారు. అదే విధంగ ఉప్పల్ ప్రాంతంలోని పరీక్షా కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సందర్శించి పర్యవేక్షించారు. పరీక్షా కేంద్రాల వద్ద భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. సిసి కెమెరాలను, పరీక్షా గదులను పలు ఏర్పాట్లను వారు పరిశీలించారు. మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా 27పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి పకడ్బంధీగ ఏర్పాట్లు చేయటం జరిగిందని వారు అన్నారు. జిల్లాలో 27పరీక్షా కేంద్రాలలో 17,779మంది అభ్యర్థులు పరీక్షలు రాయాల్సి ఉండగ, వీరిలో 12వేల మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరైనట్లు, 5,779 మంది అభ్యర్థులు గౌర్హాజరు అయినట్లు సంబంధిత అధికారులు పేర్కొన్నారు. ఈ నెల 27వ తేదీ వరకు ఈ పరీక్షలు ప్రతి రోజు కొనసాగ నున్నాయి. మధ్యాహ్నం 1.30గంటలలోపు మాత్రమే వచ్చిన అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించటం జరుగుతుందని అధికారులు స్పష్టం చేశారు.

ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షుడు సురేష్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే శంకర్

షాద్‌నగర్‌రూరల్, అక్టోంబర్ 21, (ప్రభాతవార్త) : ఆర్యవైశ్యుల సంక్షేమానికి కృషి చేస్తానని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. షాద్‌నగర్ పట్టణంలోని స్వగృహంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన గందె సురేష్‌ను ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఆర్యవైశ్యులు అన్ని రంగాలలో రాణించాలని పిలుపునిచ్చారు. సమస్యలను పరిష్కరించేందుకు సంఘటితంగా ముందుకు సాగాలని కోరారు. తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గందె సురేష్ మాట్లాడుతూ... ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఆర్యవైశ్యులు, కచ్చితంగా అభివృద్ధికి తోడ్పాటునందిస్తామని వివరించారు. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ విశ్వం, ఆర్యవైశ్య సంఘం నాయకులు పలబట్ల మోహన్‌రావు, గజవాడ వెంకటేష్, బెజగం రమేష్, లష్కర్ కుమార్, పెద్ది రామ్మోహన్, ఎంసాని శ్రీనివాస్, మలిపెద్ది శ్రీనివాస్, వైశ్య ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతి మతసామరస్యానికి నిదర్శనం
ఎలికట్ట దర్గాలో ప్రార్థనలో ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి

దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, తదితరులు

షాద్‌నగర్‌రూరల్, అక్టోంబర్ 21, (ప్రభాతవార్త) : తెలంగాణ సంస్కృతి మతసామరస్యానికి నిదర్శనమని, భిన్నత్వంలో ఏకత్వంలో ఇక్కడి ప్రజలు తమ ఇష్టదైవాలను కొలుస్తూ మొక్కులు తీర్చుకుంటారని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఫరూక్‌నగర్ మండల పరిధిలోని ఎలికట్ట గ్రామంలోని హజరత్ సయ్యద్ అబ్బాషా ఖాద్రీ చిస్తీ ఉర్సియాత్ పీర్ గయాబ్‌షా దర్గాలో ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి ప్రత్యేక పార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దర్గా ఉర్సు ఉత్సవాలలో భాగంగా బాబాకు గంధం సమర్పించి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. దర్గా వద్ద ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహించే విధంగా దర్గా కమిటీ సభ్యులు మౌళిక వసతులు కల్పించారని, వారు పనితీరు ఆదర్శనీయమని అన్నారు. అదేవిధంగా ఎమ్మెల్సీ నవీన్‌కు మార్‌రెడ్డిని దర్గా కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎలికట్ట గ్రామమాజీ సర్పంచి యాదయ్య, మాజీ ఉప సర్పంచి మల్లేష్, వార్డు సభ్యులు ఆశోక్‌గౌడ్, దర్గా ఉర్సు నిర్వహకులు అన్వర్, అజ్జు, అబ్బు, నరేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణికి 55 ఫిర్యాదులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 21, ప్రభాతవార్త

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరిగింది. దీనిలో జిల్లా వ్యాప్తంగ ప్రజల నుంచి 55ధరఖాస్తులు,ఫిర్యాదులు, వినతులు అందినట్లు డిఆర్ఓ హరిప్రియ పేర్కొన్నారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యా దులను, ధరఖా స్తులను, వినతులను సంబంధిత శాఖల అధికారులు వెంటనే పరిశీలించి పరిష్క రించ టానికి తగు చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ హరిప్రియ ఆదేశించారు. వాటిని ఆన్‌లై న్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని సూచించా రు. ప్రజావాణిలో వచ్చిన ధర ఖాస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పెండింగ్‌లో పెట్టకుండ వెంటనే అధికా రులు స్పందించాలని ఆమె సూచించారు.

ప్రశాంతంగా గ్రూప్-1 మెయిన్స్

-నిమిషం ఆలస్యంగా వచ్చిన అభ్యర్థిని అనుమతించకపోవడంతో గోడదూకి లోపలికి ప్రవేశించిన అభ్యర్థి

-బేగంపేట పోలీస్‌స్టేషన్‌కు తరలించిన పోలీసులు

-మహిళా డిగ్రీ కళాశాల సెంటర్ ను సందర్శించిన నార్త్‌జోన్ డీసీపీ సాధన రష్మీ పెరుమాళ్

బేగంపేట అక్టోబరు 21,ప్రభాతవార్త

రాష్ట్రంలో 563పోస్టుల భర్తీ కోసం సోమవారం జరిగిన గ్రూప్ 1మెయిన్స్ పరిక్ష ప్రశాంతంగా జరిగింది.బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని సికింద్రాబాద్ పీజీ కళాశాలతో పాటు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల సెంటర్లలో పరిక్షలు రాసేందుకు అభ్యర్థులు తరలి వచ్చారు.మధ్యాహ్నం పన్నెండున్నర గంటల నుంచి అభ్యర్థులను కేంద్రాల్లోకి అనుమతించిన అధికారులు గం 1.30నిలకు గేట్లు మూసివేసారు.ఆలస్యంగా వచ్చిన వారిని ఎగ్జామ్ రాసేందుకు అధికారులు లోపలికి అనుమతించలేదు.మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం గం 5ల వరకు పరిక్షలు జరిగాయి. సోమవారం నుంచి ఈ నెల 27వ తేదీ వరకు పరిక్షలు జరగనున్నాయి.ఈ సందర్భంగా ఎగ్జామ్ సెంటర్ల వద్ద పటిష్టమైన బద్రతను ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా రోడ్లన్నీ రద్దీగా మారాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఎగ్జామ్ సెంటర్లకు చేరుకునేందుకు అభ్యర్థులు నానా తంటాలు పడుతూ వచ్చారు.పీజీ కళాశాల,ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల రెండు సెంటర్లలో మొత్తం 1400మంది విధ్యార్థులు హాజర య్యారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలోని గ్రూప్ 1 సెంటర్ కు జోగులాంబ గద్వాల జిల్లా ధారూర్ మండలం,ధారూర్‌కు చెందిన లతమ్మ అనే మహిళా అభ్యర్థి ఏడు నిమిషాల ఆలస్యంగా ఎగ్జామ్ సెంటర్‌కు చేరుకుంది. ఆలస్యం కావడంతో అధికారులు ఎగ్జామ్ సెంటర్ లోకి అనుమ తించలేదు.అక్కడ విధులు నిర్వర్తిస్తున్న పోలీసు అధికారులను అభ్యర్థి కన్నీరు మున్నీరుగా విలపిస్తూ వేడుకున్నా తమ చేతుల్లో ఏమి లేదంటూ వారు ఆమెకు చెప్పడంతో ఆమె కన్నీరు,మున్నీరుగా విలపించింది.ట్రాఫిక్ అధికంగా ఉండటంతో సెంటర్‌కు ఆలస్యం అయిందని, ఎంతగా చెప్పినా అధికారులు మాత్రం తాము ఏమి చేయలేమంటూ చేతులెత్తేశారు.అదే సమయానికి అక్కడికి వచ్చిన నార్త్‌జోన్ డీసీపీ సాధన రష్మీ పెరుమాళ్‌ను కూడా లతమ్మ భర్త వేడుకున్నాడు.తమకు ఇచ్చిన సమయం 1.30అని ఆ సమయంలోపు వచ్చిన వారిని మాత్రమే అనుమతిస్తామంటూ స్పష్టం చేయడం తో ఆమె కన్నీరు మున్నీరుగా విలపిస్తూ తీవ్ర అస్వస్థకు గురై పడిపోయింది.ఇది గమనించిన బేగంపేట ఏసీపీ గోపాల కృష్ణమూర్తి సిబ్బంది వెంటనే 108కు సమాచారం ఇచ్చి అస్పత్రికి తరలించారు.మరో సెంటర్ సికింద్రాబాద్ పీజీ కళాశాల వద్ద ఒల్డ్‌బోయిన్ పల్లికి చెందిన మాధ్యాస్ అనే వ్యక్తి పరిక్ష రాసేందుకు ఎగ్జామ్ సెంటర్‌కు ఆలస్యంగా చేరుకున్నాడు. అయితే అతన్ని అధికారులు లోపలికి అనుమతించలేదు.దీంతో కొద్దిసేపు మొరపెట్టుకున్నా వారు అనుమతించలేదు.దీంతో అతను గోడ దూకి పరిక్షా కేంద్రం లోకి దూసుకెళ్లేందుకు ప్రయత్నించడంతో బేగంపేట పోలీసులు అతన్ని అడ్డుకుని అరెస్ట్ చేసి బేగంపేట పోలీస్‌స్టేషన్ కు తరలించారు.నార్త్‌జోన్ డీసీపీ సాధనా రష్మీ పెరుమాళ్ నేతృత్వంలో బేగంపేట ఏసీపీ గోపాల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఇన్స్‌పెక్టర్ చిర్ర రామయ్య ఎగ్జామ్ సెంటర్ల వద్ద పటిష్టమైన బద్రతను పోలీసులు నిర్వహించారు.ఎగ్జామ్‌కు హాజరవుతున్న వారిని క్షుణ్ణంగా తనిఖీలు చేసిన అనంతరం మాత్రమే లోపలికి అనుమతించారు. హాల్ టికెట్‌తో పాటు ఐడీ కార్డులను పరిశీలించిన అనంతరం మాత్రమే వారిని అనుమతించారు.వారి వెంట తెచ్చుకున్న బ్యాగులు,ఫోన్లను మాత్రం కేంద్రం లోపల ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్ వద్ద సిబ్బంది తీసుకుని లోపలికి పంపించారు.ఎగ్జామ్ సెంటర్ల వద్ద దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా వీల్ ఛైర్లను ఏర్పాటు చేసి దాని ద్వారా వారిని లోపలికి పంపించారు.

జూపార్కులో మళ్ళీ పరుగులు తీస్తున్న టాయ్ ట్రైన్

చార్మినార్,అక్టోబరు 21 ప్రభాతవార్త :

జూ పార్కులో దాదాపు నాలుగు నెలలు అనంతరం టోయ్ ట్రైన్ పరుగులు తీస్తున్నది.బిహెచ్ఇఎల్ 1968లో టోయ్ ట్రైన్‌ను హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పుర శివారులో ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కుకు కానుకగా ఇచ్చింది.జూ పార్కును చూడ టానికి వచ్చే పర్యాటకులు ఎంతో ఉత్సహంతో జూపార్కులోని టోయ్ ట్రైన్‌ను ఎక్కి జూపార్కులో ఉన్న జంతువులను తిలకించి ఎంతో అనుభూతికి లోనవుతుంటారు.కాగా దాదా పు నాలుగు నెలలు క్రితంటోయ్ ట్రైన్ ఇంజన్ పాడై పోవటంతో తిరగటం లేదు.జూపార్కు అధికారులు టోయ్ ట్రైన్‌కు మరమ్మతులు చేయింటంతో ఆదివారం నుంచి ఎప్పటి మాదిరిగానే తిరిగి టోయ్ ట్రైన్ జూ పార్కులో పరగులు తీస్తున్నది.ఆదివారం నాలుగు వందల మంది సందర్శకులు టోయ్ ట్రైన్ ఎక్కి జంతు వులను తిలకించారు.డీజిల్‌తో నడిచే టోయ్ ట్రైన్ ఇరవై నిమిషా లలో రెండున్నర కిలో మీటర్ల దూరం వరకు వెళుతుంది.టోయ్ ట్రైన్‌లో ప్రయాణం చేసే సందర్శకులు జూపార్కులోని ఏనుగు లు,తెల్ల పులి,జింకలు,జిరాఫీ,పక్షులు,అడవి దున్నలు,కోతులు, తాబేళ్లతో పాటు పలు రకాల జంతువులను చూడ వచ్చును. టోయ్ ట్రైన్‌కు పెద్దలకు 45 రూపాయలు,చిన్న పిల్లలకు 20 రూపాయలుగా ప్రవేశ టిక్కెట్ రుసుంను జూ పార్కు అధికారులు వసూళ్లు చేస్తున్నారు.జూపార్కులోని టోయ్ ట్రైన్‌లో ఒకే సారి తొంభై మంది పర్యాటకులు జూ పార్కును తిలకించ వచ్చును.ప్రతీ సోమవారం జూపార్కుకు సెలవు ఉంటుందని వెల్లడించారు.

అయ్యప్పస్వామి మాలధారణ ఎంతో పవిత్రమైనది : తలసాని

కంటోన్మెంట్, అక్టోబర్ 21 ప్రభాతవార్తః

అయ్యప్ప మాలధారణ ఎంతో పవిత్రమైన పుణ్య కార్యమని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం సికింద్రాబాద్‌లోని స్టేషన్‌రోడ్డులో గల గణేష్ ఆలయం వద్ద శబరిమల వరకు సాగే అయ్యప్ప స్వాముల మహా పాదయాత్రను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ముందుగా గణేష్ ఆలయంలో వినాయకుడిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. అనంతరం గురుస్వామి వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో 120 మంది స్వాములతో కూడిన అయ్య ప్ప స్వాముల పాదయాత్రను ఆంజనేయస్వామి చిత్రంతో ఉన్న జెండాను ఊపి ప్రారంభించారు.

నగరంలో తీవ్రమవుతున్న 'షైనెస్'

-ఫోన్ ఎడిక్షన్‌తో భావప్రకటన నైపుణ్యాన్ని కోల్పోతున్న యువత

-ముఖాముఖి మాట్లాడేందుకు తడబాటు

-వాట్సాప్ మెసేజ్‌లు, చాటింగ్‌లే -కమ్యూనికేషన్స్‌గా మారుతున్న వైనం

హైదరాబాద్, అక్టోబరు 21 ప్రభాతవార్త

"పద్దెనిమిదేళ్ల వయసు, బీటెక్ చదువు తోంది. కానీ నోరు తెరిచి తండ్రితో నాలుగు మాటలు మాట్లాడలేదు. ఇంటికి చుట్టాలొచ్చినా పకలరించదు. తన లోకం తనది. అలాగని చదువులో ఏ మాత్రం వెనుకబడకుండా బాగానే చదువుతోంది. తనకు కావాలసినవన్నీ తండ్రికి వాట్సాప్‌లో మెసేజ్ చేస్తుంది. ఈ ధోరణి చూస్తోంటే ఆందోళనగా ఉంది"..నగరానిక చెందిన ఒక ప్రముఖ మానసిక వైద్యనిపుణుడి వద్ద వారం రోజుల క్రితం హిమాయత్‌నగర్‌కు చెందిన ఒక తల్లి తన కూతురు ప్రవర్తన పట్ల వ్యక్తం చేసిన ఆవేదన ఇది.

'ఇంటికి వచ్చిన అతిథులను బాగున్నారా అని కూడా పలకరించకపోతే ఎలా'..అని ఆ తల్లి ఆవేదన. ఇది ఆ ఒక్క తల్లి ఆందోళనే కాదు. చాలా మంది తమ పిల్లల తీరు పట్ల ఇదే తరహా ఆందోళనకు గురవుతున్నారు. మరోవైపు రోజు రోజుకు ఇలాంటి మానసిక సమస్యలు పెరుగుతున్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. మానసిక వైద్యుల పరిభాషలో చెప్పే 'షైనెస్' (బిడియం) సమస్యల ఇటీవల కాలంలో పెరుగుతోంది. చాలా మంది పిల్లలు చదువుల్లో ర్యాంకులకు ర్యాంకులు సాధించినప్పటికీ భావ ప్రకటన నైపుణ్యాన్ని పలకరింపులు కూడా ఈ తరం పిల్లలకు తెలియకుండా పోతోందని మానసిక వైద్యనిపుణులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఆన్‌లైన్ చదువులు, వర్క్‌ఫం హోమ్‌లతో ఇరవై నాలుగ్గంటలు మొబైల్ ఫోన్‌కు అతుక్కుపోవడమేనని స్పష్టం చేస్తున్నారు.

చాటింగ్ తారకమంత్రం..

సాధారణంగా పిల్లలు గలగలా మాట్లాడుతూ ఇల్లంతా సందడి చేస్తుంటే ఇంటిల్లిపాది ఎంతో సంతోషంగా ఉన్నట్లు లెక్క. స్కూల్, కాలేజీల్లోనూ పిల్లల సందడి ఎంతో సృజనాత్మకంగా ఉంటుంది. పిల్లల అల్లరి కూడా ముచ్చటగా ఉంటుంది. కానీ ఇటీవల కాలంలో మొబైల్ ఫోన్‌కు అడిక్ట్ కావడం వల్ల చాలా మంది పిల్లలు షైనస్‌కు గురవుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు.ఎదుటి వ్యక్తి ముఖంలోకి చూసి స్పష్టంగా మాట్లాడలేకపోవడమే ఈ షైనస్ లక్షణం. తమకు ఏం కావాలన్నా, తాము ఎదుటి వారిని ఏదైనా అడగాలనుకున్నా వాట్సప్‌లో మెసేజ్ పోస్టు చేయడం అలవాటుగా మారింది. ఫేస్‌బుక్, వాట్సప్, ఇతరత్రా సోషల్ మీడియాలో బంధువులకు, స్నేహితులకు ఎంతో ఘనంగా పుట్టిన రోజు వేడుకలను పోస్టు చేస్తారు. కానీ సదరు వ్యక్తులు తారసపడినప్పుడు మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు చెప్పలేకపోతున్నారు అంటూ విస్మయం వ్యక్తం చేశారు.ఇలాంటి పిల్లలు అఖరికి తల్లిదండ్రులతోనూ స్పష్టంగా మాట్లాడలేక పోతున్నట్లు పేర్కొన్నారు. టీనేజ్ యూత్‌లో ఈ సమస్య తీవ్రంగా ఉంది. అన్నింటికీ ఇంటర్నెట్, మొబైల్ ఫోన్ తారకమంత్రంగా భావించడమే ఇందుకు కారణం. భావప్రకటనా అలవర్చుకోకపోవడం వల్ల, ఎదుటి వారి కళ్లల్లోకి సూటిగా చూస్తూ స్పష్టంగా మాట్లాడలేకపోతున్నారు. దీంతో ఇలాంటి పిల్లలు బంధుమిత్రులు, ఇరుగుపొరుగు వారి మధ్య సరైన వ్యక్తత్వం లేని వారుగా చులకనకు గురవుతున్నారు. ఎవరితో ఏం మాట్లాడాలో తెలియకపోవడమే వారు ఎదుర్కొంటున్న అసలు సమస్య. 12 ఏళ్ల నుంచి 25 ఏళ్లలోపు వారిలో ఈ సమస్య తీవ్రంగా ఉంది.

'సున్నితం'గా పెంచేస్తున్నారు..

పేరెంటింగ్‌లోని లోపాలు కూడా ఈ సమస్యకు కారణంగా మారుతున్నాయి. అమ్మాయిలు సున్నితంగా, ఒద్దికగా ఉండాలనే భావన, గలగలా మాట్లాడకుండా బిడియపడుతూ మాట్లాడాలని తల్లిదండ్రులు పదే పదే చెప్పడం వల్ల కూడా చాలా మంది భావప్రకటన నైపుణ్యాన్ని కోల్పోతున్నారు. మర్యాదపూర్వకంగా మాట్లాడలేకపోవడమే కాదు, జీవితంలో ఏ చిన్న సమస్య వచ్చినా ఎదుర్కోలేక విలవిలలాడిపోతున్నట్లు సైకాలజిస్టులు అభిప్రాయపడుతున్నారు. ప్రతి విషయానికి పిల్లలు తమపైనే ఆధారపడేలా పెంచడం కూడా మరో ప్రధాన లోపం. అమ్మాయిల్లోనే కాదు. అబ్బాయిల్లోనూ ఇది ప్రబలంగానే ఉంది. ఇలాంటి వారు స్వేచ్ఛంగా తమ అభిప్రాయాలను వెల్లడించలేకపోతున్నారు. మొబైల్ ఫోన్లు, ఇంటర్నెట్, సోషల్ మీడియాకు బాగా అలవాటుపడడం వల్లనే అభిప్రాయాలను, ఆలోచనలను, తమ భావాలను ప్రకటించలేకపోతున్నారనే లోపాన్ని మొదట గుర్తిస్తే పరిష్కారం తేలిగ్గా లభిసుందని మానసిక వైద్యనిపుణులు సూచిస్తున్నారు.భావప్రకటన నైపుణ్యాన్ని పెంచుకొనేందుకు మంచి లిటరేచర్ చదవాలని, మంచి సినిమాలు, సాహిత్యం, స్నేహితులతో మాట్లాడడం ఇందుకు దోహదం చేస్తాయని అంటున్నారు.

ఇంటింటి చెత్తసేకరణ వందశాతం జరగాలి

-జివిపిలను తొలగించి గార్బేజ్‌ఫ్రీ సర్కిళ్లుగా మార్చాలి

-అధికారులకు జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి ఆదేశం

శానిటేషన్ సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్ ఇలంబర్తి, జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి తదితరులు

హైదరాబాద్,అక్టోబరు 21,ప్రభాతవార్త:

గార్బేజ్ వాల్నారేబుల్ పాయింట్స్ (జివిపి)లను తొలగించి ఆప్రాంతాలను గార్బేజ్ ఫ్రీ సర్కిళ్లగా మార్చాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతితో కలిసి కెబిఆర్‌పార్కు, శ్రీరాంనగర్ బస్తీ, రోడ్‌నెంబర్ 35,యూసుఫ్‌గూడ ప్రాంతాల్లో శానిటేషన్ పనులపై ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా జిపివి రహిత సర్కిళ్లగా తీర్చిదిద్దేందుకు స్వచ్ఛఆటోలు ఇంటింటికి చెత్తసేకరణ వందశాతం జరగాలని కమిషనర్ ఏఎంఅండ్‌హెచ్‌వోను ఆదేశించారు. యూసుఫ్‌గూడ ఎస్‌టిపి పరిశీలించి 25టన్నుల వాహన సామర్థ్యాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శ్రీరాంనగర్ బస్తీలో ప్రతిరోజు గార్బేజ్ సేకరణ సమయంలో నియమిత పనితీరు పాటించాలని ఆదేశించారు. ఈసందర్భంగా కమిషనర్ కెబిఆర్ పార్కు వద్ద విద్యుత్ దీపాల ఆన్‌ఆఫ్ స్విచ్‌పనులను పరిశీలించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా వీధిదీపాలు రాత్రి సమయంలో వెలిగేవిధవంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కమిషనర్‌వెంట ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, సహాయ వైద్య అధికారి భార్గవ్ నారాయణ, ఈఈ తదితరులు ఉన్నారు.

కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ ముందు విద్యార్థుల ఆందోళన..

ఆందోళన చేస్తున్న విద్యార్థిని, విద్యార్థులు

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 21, ప్రభాతవార్త

కూకట్‌పల్లిలోని ముందు అమృత ఇన్సిట్యూట్ ఆఫ్ మెనేజ్‌మెంట్ అండ్ మెడికల్ సైన్స్ విద్యార్థుల సోమవారం కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ ముందు ఆందోళనకు దిగారు. తమ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి వేలాది రూపాయలు కాలేజీ యాజమాన్యానికి ఫీజు చెల్లిస్తే తమ కోర్సు పూర్తి అయిన కూడా ఇప్పటివరకు సర్టిఫికెట్లు ఇవ్వలేదని విద్యార్థిని, విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒకొక్క విద్యార్థి నుంచి రూ. 50,000 ఫీజు కట్టించుకుని వివిధ కోర్సులలో చేరారు. తమ సర్టిఫికెట్లు తమకి సుమారు 150మంది విద్యార్థులు సోమవారం ఉదయం నుంచి పడిగావులు కాశారు. పోలీసులు జోక్యం చేసుకొని కాలేజీ యాజమాన్యంతో మాట్లాడగా తమకు మూడు రోజులు గడువుకావాలని కోరారు. కూకట్‌పల్లి పోలీసులు సర్ధిచెప్పడంతో విద్యార్థులు ఆందోళన విరమించారు.

విద్యుత్ షాక్‌తో బాల కార్మికుడు మృతి

కంటోన్మెంట్,అక్టోబర్ 21 ప్రభాతవార్త:

విద్యుత్ షాక్‌తో ఓ బాల కార్మికుడు మృతి చెందిన సంఘటన మారేడ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీస్‌లు, ప్రత్యేక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం ఉత్తర ప్రదేశ్, ఘోరక్‌పుర్ జిల్లా దుమారి కాస్ ప్రాంతానికి చెందిన రాజేశ్ నిషాద్ కుమారుడు వినేయ్ నిషాద్ 17 అనే బాలకార్మికుడు పొట్టకూటి కోసం 2 సంవత్సరాల క్రితం నగరానికి వలస వచ్చి హఫీస్ పేట్ ఆదిత్య నగర్ కాలనీలో నివాసం ఉంటూ ఇంటిరియర్ కాంట్రాక్టన్ దినేశ్‌లుంగాని వద్ద పనిచేస్తున్నాడు. సోమవారం ఉదయం వెస్ట్ మారేడ్‌పల్లిలోని చింజరిక స్కాలర్ అపార్ట్‌మెంట్‌లో వినేయ్ నిషాద్ ఇనుప స్టూల్ మీద నిలబడి పనిచేస్తుండగా విద్యుత్ వైర్ తెగి అతనికి తగిలింది. దీంతో కరెంట్ షాక్‌కు గురైన బాల కార్మికుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఇదిలా ఉండగా విద్యుత్ షాక్‌తో మృతి చెందిన బాలకార్మికుడిని ఆర్‌డి కారు నెం ఏపి 04బికె 1299 కారులో పోలీస్‌లకు సమాచారం ఇవ్వకుండా తరలిస్తున్నారు. విషయాన్ని తెలుసుకున్న ప్రభాతవార్త విలేకరి మారేడ్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇంటిరియర్ కాంట్రాక్టర్ దినేశ్ లుంగానిపై బి.ఎన్.ఎస్ 106, 304 బైఏ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు మారేడ్‌పల్లి ఇన్‌స్పెక్టర్ నోముల వెంకటేశ్ తెలిపారు. ఈ కేసును మారేడ్‌పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

డబుల్‌బెడ్‌రూం ఇళ్ళు ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తి అరెస్టు

యూసుఫ్‌గూడ, అక్టోబర్ 21, ప్రభాతవార్త :

పేదలను మాయమాటలు చెప్పి సొంతిళ్ళు ఇప్పిస్తానని డబుల్‌బెడ్‌రూం ఇళ్ళ పేరుతో మరో మోసం బయట పడింది. జూబ్లిహిల్స్ నియోజకవర్గం పరిధిలోని రహ్మత్‌నగర్ డివిజన్ శివమ్మ పాపిరెడ్డి హిల్స్‌లోని కమలానగర్ డబుల్‌బెడ్‌రూం ఇళ్ళు ఇప్పిస్తామంటూ నర్సింహ అనే వ్యక్తి కొంత మంది పేదల నుంచి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసినట్లు వెలుగులోకి వచ్చింది. పేదల నుంచి డబ్బులు వసూలు చేయడమే కాకుండా వారికి ఇళ్ళు ఇప్పియక పోవడంతో కొందరు బాధితులు నిలదీయడంతో అజ్ఞాతంలోకి వెళ్ళాడు. బాదితుల నుండి సుమారు దాదాపు రూ.2.50కోట్లు వసూలు చేసినట్లు సమాచారం రావడంతో అజ్ఞాతంలోకి వెళ్ళిన నర్సింహను బోరబండ పోలీసులు ఎట్టకేలకు అదుపులోకి తీసుకున్నారు.ఈవిషయం తెలుసుకున్న బాదితులు బోరబండ పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని తమకు న్యాయం చేయాలని నిందితుడు నర్సింహ నుంచి తమ డబ్బులు ఇప్పియాలంటూ ఆందోళనకు దిగారు. దీని వెనకాల ఇంకా కొంత మంది స్థానిక నాయకులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఉన్నట్లు తెలుస్తుంది. పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ జరిపి నర్సింహపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి జైలుకు తరలించారు.

బంజారాహిల్స్‌లో కెటిఆర్ ఇంటివద్ద పోలీసుల మోహరింపు

బంజారాహిల్స్, అక్టోబర్ 21 ప్రభాతవార్త: భారత రాష్ట్ర సమితి కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఇంటివద్ద సోమవారం భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. బంజారాహిల్స్ నందినగర్ లోని ఆయన నివాసం వద్దకు ఉదయమే పోలీసులు చేరుకున్నారు. గ్రూప్ 1 మెయిన్స్ అభ్యర్థుల ఆందోళన దృష్ట్యా ముందస్తుగా చర్యలు చేపట్టారు.అదేవిధంగా జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజగుట్ట, అమీర్‌పేట, యూసుఫ్‌గూడ తదితర ప్రాంతాలలోని భారాస నేతల ఇళ్ళవద్ద కూడా పోలీసులు పికెటింగ్‌లు ఏరానపటు చేసిమరీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నేతలు బయటకు వస్తే ఆందోళనకారులు మరింత రెచ్చిపోతారనే ఉద్ధేశ్యంతో ఎక్కడికక్కడే నేతలను నిలుపుదల చేశారు. ఈ సందర్భంగా పోలీసులు వ్యవహరించిన తీరుపట్లభారాసా నేతలు అసహనం వ్యక్తం చేశారు.

"టౌన్‌ప్లానింగ్ "పనితీరు మారాలి

-అక్రమ నిర్మాణాల నియంత్రణపై దృష్టిపెట్టాలి

-ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

-అధికారులకు జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి ఆదేశం

ఫిర్యాదులను స్వీకరిస్తున్న కమిషనర్ ఇలంబర్తి తదితరులు

హైదరాబాద్, అక్టోబరు 21,ప్రభాతవార్త:

నగరంలో అక్రమ నిర్మాణాలను నియంత్రించడం పై సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి ఆదేశించారు. ఈమేరకు సోమవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని నగరం నలుమూల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఆర్జీలను స్వీకరిస్తూ వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించడంపై ఆయా అధికారులు చొరవ చూపాలని ప్రజావాణి కార్యక్రమానికి హెచ్ఓడిలు తప్పనిసరిగా హాజరు కావాలని స్పష్టం చేశారు. ప్రజావాణిలో ఎక్కువగా టౌన్‌ప్లానింగ్ విభాగానికి సంభందించిన ఫిర్యాదులు వస్తున్నాయని అక్రమ నిర్మాణాలు పూర్తిగా నియంత్రించేలా తగిన చర్యలు చేపట్టాలన్నారు. డిసిలు, సెక్షన్ ఆఫీసర్లు, టౌన్‌ప్లానింగ్ అధికారులతో ప్రతినెలా సమీక్షా సమావేశం నిర్వహించి ఎన్ని ఫిర్యాదుల వచ్చాయి..ఎన్నినోటీసులు జారీ చేశారు..? ఏం యాక్షన్ తీసుకున్నారు..? తదితర విషయాలపై సమీక్షించాలని సిసిపికి సూచించారు. సమీక్షకు సంబంధించిన మినిట్స్ తయారు చేసి అమినిట్స్‌ను తను అందజేయాలని ఆదేశించారు. డిసిస్థాయిలో తప్పనిసరిగా యాక్షన్ తీసుకుని ఫిర్యాదలును పరిష్కరించాలని సూచించారు. అలాగే జిహెచ్ఎంసికి సంబంధించిన కోర్టు కేసులన్నింటినిపై సమీక్షించాలని లీగల్ అధికారికి కమిషనర్ సూచించారు. హెల్త్‌విభాగానికి సంబంధించిన జనన మరణ ధ్రువీకరణ పత్రాల జారీ, ఇతర అన్నిఅంశాలను రెగ్యూలర్‌గా సమీక్షించి మినిట్స్ చేయాలని ఎంహెచ్‌వోకు ఆదేశించారు. వెటర్నరీ విభాగానికి వచ్చిన ఫిర్యాదుల వివరాలను, సెంటర్ల వారీగా స్టెరిలైజ్ చేసిన కుక్కల వివరాల నివేదిక అందజేయాలని సూచించారు. అన్నివిభాగాల అధికారులు ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి త్వరగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

టౌన్‌ప్లానింగ్ ఫిర్యాదులే ఎక్కువ..

జిహెచ్ఎంసి పరిధిలో ప్రజావాణికి మొత్తం 202 ఫిర్యాదలు రాగా అందులో హెచ్ఆఫీస్‌కు సంబంధించినవి 51, ఆరుజోన్లకు సంబంధించి 151 వచ్చాయి. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో వచ్చిన ఫిర్యాదుల్లో ఎక్కువగా టౌన్‌ప్లానింగ్ విభాగానికి వచ్చాయి. టౌన్‌ప్లానింగ్ 22, టాక్స్ సెక్షన్ 9, సిఈ మెయింటనెన్స్ 4, ఎల్‌డబ్ల్యూఎస్ ,హౌసింగ్, హెల్త్‌విభాగానికి 3చొప్పున, స్పోర్ట్స్, ఎస్టేట్ విభాగాలకు రెండు చొప్పున, ఎల్ఏవో , హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బి, విజిలెన్స్ విభాగాలకు ఒకొక్కటి చొప్పున ఫిర్యాదులు అందాయి.

చెరువుల "పునరుజ్జీవనం"పై హైడ్రా ఫోకస్

-అక్రమ నిర్మాణాల వ్యర్థాల తొలగింపు ప్రక్రియ ప్రారంభం

-నిజాంపేట్ ఎర్రకుంట చెరువు నుంచి పనులకు శ్రీకారం

నిజాంపేట్ ఎర్రకుంటలో నిర్మాణ వ్యర్థాలు తొలగిస్తున్న దృశ్యం

హైదరాబాద్, అక్టోబరు 21,ప్రభాతవార్త:

నగర పరిధిలోని చెరువుల ఆక్రమణలను తొలగించిన హైడ్రా ఇప్పుడు ఆయా చెరువుల పునరుజ్జీవనంపై దృష్టిపెట్టింది. నిజాం పేట మున్సిపాలిటీ పరిధిలోని ప్రగతినగర్‌కు చేరువులో ఉన్న ఎర్రకుంట చెరువుతో ఈకార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. నిజాంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రకుంట చెరువు ఎఫ్‌టిఎల్‌లో నిర్మించిన 5అంతస్తుల 3భవనాలను ఆగస్టు 14న కూల్చివేతలు జరిపిన విషయం తెలిసిందే. అయితే కూల్చిన అనంతరం నిర్మాణదారుడు నిర్మాణానికి వాడిన ఐరన్‌తోపాటు ..ఉపయోగపడే ఇతర సామాగ్రిని తీసుకెళ్ళి నిర్మాణ వ్యర్థాలు అక్కడే వదిలేశారు. దీంతో వ్యర్థాలు తొలగించాలని నోటీసులు ఇచ్చిన హైడ్రా ఎర్రకుంటలో గుట్టలుగా పడిఉన్న నిర్మాణ వ్యర్థాలను పూర్తిగా తొలగించే పనులను ప్రారంభించింది. మరో రెండురోజుల్లో అక్కడ పనులు పూర్తయ్యే అవకాశం ఉంది. నిర్మాణ వ్యర్థాలను తొలగించ తర్వాత హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు ఎర్రకుంట చెరువుకు పునరు జ్జీవనం కల్పించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఫిర్యాదు మేరకు చెరువుల్లో అక్రమ నిర్మాణాలను తొలగించడమే కాకుండా అక్కడ నిర్మాణ వ్యర్థాలను తరలించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వుడా ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేసిన రఘువీర్‌రెడ్డి

ధారూర్, అక్టోబర్ 21, ప్రభాతవార్త వికారాబాద్ ప్రాంత అభివృద్ధి కోసం వికారాబాద్ అర్బన్ డెవలంప్‌మెంట్ ఆథారిటీ ఏర్పాటు చేయ డంపై పిసిసి ప్రధాన కార్యదర్శి పట్లో రఘు వీర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. వుడా ఏర్పాటుతో వికారాబాద్ జిల్లా అభివృద్ధి చెందు తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.లీ నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వుడా ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన జిల్లా ప్రజా ప్రతినిధులకు అభినందనలు తెలి జేశారు.

ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి

ప్రజావాణిలో పాల్గొన్న తహసీల్దార్ సాజీదాబేగం ఎంపిపో షఫీ ఉల్లాఖాన్

ధారూర్, అక్టోబర్ 21, ప్రభాతవార్త ప్రజల సమస్యల సత్వర పరిష్కా రం కోసమే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ సాజీదబేగం అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలం దరూ ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంపిపో షఫీ ఉల్లాఖాన్ మిషన్ భగీరథ ఏఈ పర్విన్ భను, విద్యుత్ శాఖ ఏఈ వేణుగోపాల్‌రెడ్డి ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శాంతబా యి ఇన్‌చార్జి ఏపిఎం రమేష్ పాల్గొనా ్నరు.

కాంగ్రెస్ ప్రభుత్వ చేస్తున్న అభివృద్ధిని చూసి ఒర్వలేకనే బిఆర్ఎస్ దాడులు,ధర్నాలు

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కేశంపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త గత ప్రభుత్వం అభివృద్ధిని గాలికి వదిలేసిందని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి జీర్ణించుకోలేక టిఆర్ఎస్ ప్రభుత్వం ధర్నాల కు దాడులకు దిగుతుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమ వారం కేశంపేట మండల పరిధిలోని లేమామిడిలో సిసి రోడ్డు బొడు నంపల్లిలో పాఠశాల కాంపౌండ్ వాల్‌కు , అల్వాల్‌లో బిటి రోడ్డు సం గెం సిసి రోడ్డు పనులకు ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్ భూమి పూజలు చేశా రు. ఈ కార్యక్రమంలో కేశంపేట తాజా మాజీ జడ్పిటిసి విశాల శ్రవ ణ్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ వీరేశం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్ ఎంపిడివో రవిచంద్ర కుమార్‌రెడ్డి శ్రీదర్ రెడ్డి భాస్కర్‌గౌడ్ కరుణాకర్‌రెడ్డి రావులపెంటయ్య ముదిరాజ్ సురేష్ రెడ్డి పర్వతాలు మల్లేష్ లక్ష్మణ్ రమేష్ నాగేశ్వర్ పాండు వెంకటేష్ అనిల్ భీమయ్య లింగం రామకృష్ణ వివిధ గ్రామాల కా ంగ్రెస్ నాయ కులు పాల్గొన్నారు.

ధారూర్ సివిగా బాధ్యతలు స్వీకరించిన రఘురాములు

ఎస్పీ నారాయణరెడ్డిని కలిసిన సిఐ రఘురాములు

ధారూర్, అక్టోబర్ 21, ప్రభాతవార్త ధారూర్ సిర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా రఘురాములు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధుల నిర్వహిస్తున్న సిఐ భీమ్‌కుమార్ వికారాబాద్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వెళ్లగా ఎస్పీకార్యాలయంలో సిసిఎస్‌లో సిఐగా విధుల నిర్వహిస్తున్న రఘురాములు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకోసం కృషి చేస్తామన్నారు. అనంతరం ఎస్పీని పుష్పగుచ్చమిచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు.

సింగూరుకు కొనసాగుతున్న వరద

-ఇన్‌ఫ్లో 5241, అవుట్ ఫ్లో 13471 క్యూసెక్కులు

పుల్కల్, అక్టోబరు 21, ప్రభాతవార్త: సింగూరు ప్రాజెక్టులోకి వరద ప్రవా హం కొనసాగుతోంది. ప్రాజెక్టులోకి 5241 క్యూసెక్కుల వరద నీటి ప్రవా హం కొనసాగుతోంది. ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలో ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు వరద నీరంతా ప్రాజెక్టులోకి వచ్చి చేరుతున్నది. గత సెప్టెం బరు 5వ తారీఖున ప్రారంభమైన వరద నీటి ప్రవాహం ఇంకా నేటికీ కొన సాగుతూనే ఉంది. సోమవారం సాయంత్రం వరకు ప్రాజెక్టులోకి ఇన్‌ఫ్లో 5241 క్యూసెక్కులు, అవుట్ ఫ్లో 13471 క్యూసెక్కులుగా నమోదయింది. ప్రాజెక్టు నిండుకుండలా మారడంతో నీటి పారుదల శాఖ అధికారులు 6వ నంబరు క్రస్ట్‌గేటును 2 మీటర్ల ఎత్తు ఎత్తి 10746 క్యూసెక్కులు, రెండు జల విద్యుత్ గేట్ల ద్వార 13471 క్యూసెక్కులు అవుట్ ఫ్లో నమోదయింది. ప్రస్తుతం ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 29917 టీఎంసిలు కాగా అంతే స్థాయిలో నీటి నిల్వలు మెయింటెన్ చేస్తున్నారు. మంజీర నది నిరాటంకంగా ప్రవహిస్తుండటంతో నెలన్నర రోజులుగా నది పరివాహక ప్రాంతం జలకళతో సంతరించుకుంది.జెన్‌కో సారథ్యంలోని 7.5 జలవిద్యుత్ సామర్థ్యంగల రెండు టర్బయినల్లు పనిచేస్తున్నాయి.ఈ రెండు యూనిట్లు రోజుకు 0.36 మిలియన్ యూనిట్ల జల విద్యుత్ ఉత్పత్తి అవుతున్నది. మంజీర రిజర్వాయర్‌లోకి ఎగువ నుంచి ఎంత మొత్తంలో వరద ప్రవాహం వస్తున్నదో అంతే నీటిని ఘనపురం (వనదుర్గప్రాజెక్టు)కు వదులుతున్నారు.

అంగన్‌వాడీలో కుళ్లిపోయిన గుడ్లు

కంగ్టి, అక్టోబరు 21 ప్రభాతవార్త: మండలంలోని ముర్కుంజాల్ గ్రామం లో అంగన్‌వాడీ సెంటర్ నుంచి సరఫరా చేసిన గుడ్లు పాడైపోయిందని బిఆర్ఎస్ యువత మండల అధ్యక్షుడు జ్ఞానేశ్వర్ తెలిపారు. గ్రామానికి చెం దిన అంగన్‌వాడీ సెంటర్ 1 నుంచి గర్భిణీలు తీసుకుని వచ్చి చూడగా పాడైపోయినట్లు గుర్తించారు. మండలంలో అంగన్‌వాడీ సెంటర్‌లకు నాసిరక మైన గుడ్లను సరఫరా చేస్తున్నారని, అలాగే గుడ్లు చాలా చిన్నవిగా వస్తు న్నాయని గ్రామస్థులు తెలిపారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న కొందరు కాంట్రాక్టర్లు నీరుగారుస్తున్నారన్నారు. గర్భిణీలు బాలింతలకు, చిన్న పిల్ల లకు పౌష్టికహారం సమృద్ధిగా ఉండాలనే ఉద్దేశంతో అంగన్‌వాడీ సెంటర్లకు పంపిణీ చేయడం జరుగుతుంది. అదేవిధంగా అంగన్‌వాడీలలో గర్భిణీలకు, కూరగాయలు వండి, వారికి సెంటర్ వద్దే వడ్డియ్యాలని మెనూ ఉండగా అలాంటి దాఖాలలు లేవని, వారికి, మెనూ ప్రకారం భోజనం అందడం లేదని ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు.

సిడిపివో సుజాత వివరణ

చరవాణి ద్వారా సంప్రదించగా సీడీపీఓ మాట్లాడుతూ అంగన్‌వాడీ సెంటర్‌కు నెలలో రెండు విడతలుగా గుడ్లు సరఫరా చేస్తారని, వచ్చిన గుడ్ల ఫొటో గత 15వ తేదీలో పంచి పెట్టిన గుడ్లని, 15వ తేదీ తర్వాత డంప్ చేసిన గుడ్లు అలాగే ఉంచామని, తప్పకుండా సెంటర్‌కు విజిట్ చేసి సమా చారం ఇస్తామన్నారు. ప్రతి సెంటర్ టీచర్‌ను గుడ్లు మంచిగా ఉన్నవి తీసు కోవాలని సీడీపీఓ తెలిపారు.

నందివనపర్తిలో క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు మెమెంటో అందజేస్తున్న నిర్వాహకులు

ఘనంగా దసరా క్రికెట్ పోటీలు

యాచారం అక్టోబరు21,ప్రభాతవార్త : మానవ జీవన విధానంలో యువ వయస్సులో క్రీడాలు ఎంతో అవసరమని నందివనపర్తి క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు కానిస్టేబుల్ నుకం కృష్ణ,కొండాపురం నాగరాజు,బండి సర్దార్ పేర్కొన్నారు.తెలంగాణ ప్రజల గొప్ప పండుగ దసరా పురస్కరించుకొని మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో ప్రతి ఏట నిర్వహించే క్రికెట్ ఉత్సవాల్లో భాగంగా క్రికెట్ టోర్నమెట్ ఘనంగా నిర్వహించారు.ప్రథమ బహుమతి కానిస్టేబుల్ కృష్ణ బహుకరించారు.ద్వితీయ బహుమతి కొండా పురం నాగరాజు అందజేశారు.తృతీయ బహుమతి బండి సర్దార్ పటేల్ అంద జేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మానవ జీవన విధానంలో క్రీడాలు ఎంతో అవసరమని శారీరక దారుఢ్యం పెంపొందించడానికి ఉపయో గపడుతుందన్నారు.ప్రపంచ దేశాల్లో కోట్లాదిమంది ఇష్టపడే క్రికెట్ అని ,క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. టోర్నమెంట్‌లో సుమారు 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. క్రీడలను ఇష్టపడని వారంటూ ఉండరని భవిష్యత్తులో నందివనపర్తి గ్రామం లో మంచి క్రీడామైదానాన్ని ఏర్పాటు చేసి రాబోవు తరాల వారికి గొప్ప క్రీడ మైదానాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని అవసరమైతే ప్రజాప్ర తినిధులను కలుస్తామని తెలిపారు.క్రీడలు మనోవికాసంతో పాటు శారీరక దారుఢ్యం పెంచి పోలీస్ శాఖలు ఉద్యోగం సాధ్యం కోసం ఎంతగోనా ఉపయోగపడుతుందన్నారు.నందివనపర్తి గ్రామంలో వాలీ బాల్ టోర్న మెంట్లు,క్రికెట్ టోర్నమెంట్లు గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామని క్రీడలను ప్రోత్సహించడం గ్రామానికి ఎంతో గర్వకారణం అన్నారు.అందుకు సహకరించిన పెద్దలకు చిన్నలకు గ్రామ ప్రజాప్రతినిధులకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

గ్రూప్-1 మెయిన్ పరీక్ష ప్రారంభం

-సీపీ బందోబస్తు పరిశీలన

మేఘా కళాశాల వద్ద బందోబస్తు పరిశీలిస్తున్న రాచకొండ సీపీ సుధీర్‌బాబు

ఘట్‌కేసర్, అక్టోబర్ 21, ప్రభాతవార్త: ఘట్‌కేసర్‌లో సోమవారం టీజీపీఎస్‌సీ గ్రూప్-1 మెయిన్ పరీక్ష ప్రశాంతంగా ప్రారంభం అయ్యింది. ఘట్‌కేసర్ ఉమ్మడి మండలంలోని పలు ప్రైవేట్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలలో భారీ పోలీసుబందోబస్తు మధ్య మొదటిరోజు పరీక్ష సజావుగా ముగిసింది. గ్రూప్-1 అభ్యర్థులు మొత్తం 3,696 మంది అభ్యర్థులకు గాను 2,878 మంది హాజరు కాగా 818 మంది గైర్హాజరు అయినట్లు అధికారులు తెలిపారు. చౌదరిగూడ విజయపురికాలనీలోని ప్రిన్స్‌టన్ మహిళా ఇంజనీరింగ్, ఎదులాబాద్‌లోని మేఘా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలోని పరీక్షా కేంద్రాన్ని రాచకొండ సీపీ సుధీర్‌రెడ్డి పరిశీలించారు. ఈసందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద పోలీసుబందోబస్తుపై ఆయన అధికారులతో సమీక్ష జరిపారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాల వద్ద ప్రశాంతంగా పరీక్షలు రాసి వెళ్లేలా, శాంతి, భద్రతలకు విఘాతం కల్గకుండా తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని సీపీ సూచించారు. మల్కాజ్‌గిరి డిసీపీ పద్మజారెడ్డి, ఏసీపీ చక్రపాణి, ఇన్‌స్పెక్టర్లు పి.పరశురాం, బి.రాజువర్మ, వెంకటేశ్వర్లు, ఎస్ఐలు ఉనా ్నరు.

జిల్లాలో ఓటరు నమోదు శాతాన్ని పెంచాలి

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి,పలువురు అధికారులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 21, ప్రభాతవార్త

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో స్వీప్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఓటరు శాతాన్ని పెంచాలని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాల అధికారులతో నగరం నుంచి ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సోమవారం మేడ్చల్ జిల్లా నుంచి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, జిల్లా ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, డిఆర్‌డిఓ, పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగ రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో స్వీప్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో, అదే విధంగ అర్బన్ ప్రాంతాల్లోనూ ఓటరు నమోదు శాతాన్ని పెంచాలని అధికారులను ఆదేశించారు. 18సంవత్సరాలు నిండిన వారిని కొత్త ఓటరుగా నమోదు చేయాలన్నారు. ప్రధాన కూడల్లు, రైల్వేస్టేషన్లు, బస్టాండ్ల వద్ద పోస్టర్స్, కరపత్రాలు, డిస్ప్లే బోర్డులు ఏర్పాట్లు చేయాలన్నారు. ఓటరు నమోదు కోసం ప్రజల్లో అవగాహణ కల్పించాలన్నారు. అన్ని విద్యాసంస్థల్లో కాలేజీల్లో, యూనివర్సిటీల్లో అర్హులైన వారిని ఓటర్లుగా నమోదు చేయాలన్నారు. గిరిజన ప్రాంతాల్లోనూ, ట్రైబల్ గ్రూపులలోనూ, ట్రాన్స్‌జెండర్లు, వృద్ధులపై, ప్రత్యేక శ్రద్ధ ఓటరు నమోదుపై పెట్టాలన్నారు. మేడ్చల్ జిల్లాలో ఓటరు నమోదు శాతాన్ని పెంచటానికి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్‌డిఓ సాంబశివరావు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చేపపిల్లల పంపిణీని తగ్గించడం సరికాదు

సిద్దిపేట అర్బన్, అక్టోబరు 21, ప్రభాతవార్త : గత ఏడాది పంపిణీ చేసిన చేపపిల్లల సంఖ్యలో సగం మాత్రమే ఈ ఏడాది పంపిణీ చేస్తామని ప్రభుత్వం నిబంధన విధించి చేప పిల్లలను సరఫరా చేయడం సరికాదని బిఆర్ఎస్ నాయకులు, ముదిరాజ్ మత్స్యకార సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్, ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర యూత్ అధ్యక్షులు పడిగే ప్రశాంత్ మండిపడ్డారు. సిద్దిపేటలో వారు సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చేపల ద్వారా ఉపాధి పొందే ముదిరాజ్ సామాజికవ ర్గానికి, మత్స్యకార్మికులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి చేపల పంపిణీలో పునరాలోచన చేయాలన్నారు. చేపపిల్లల పంపిణీని సగానికి తగ్గించకుండా గత ప్రభుత్వం పంపిణీ చేసినట్లుగా పూర్తి స్థాయిలో పంపిణీ చేయాలన్నారు.

మహిళా సాధికారతను వేడుక జరుపుకుంటున్న అవాస్ ఇండియా

దుర్గాపూజ దీపావళికి మారుతున్నందున అవాస్ ఇండియా తమ ఐయామ్ శక్తి ప్రచారాన్ని ప్రారంభించింది. దుర్గ మరియు లక్ష్మీదేవతల యొక్క దైవిక శక్తిని మూర్తీభవించిన గొప్ప మహిళలకు ఇది ఒక నివాళి. ఈ ప్రచారం ఈ దేవతలవలె శక్తి మరియు సంపద యొక్క లక్షణాలను కలిగి ఉన్న అవాస్ ప్రతినిధుల యొక్క స్థిరత్వం నాయకత్వం మరియు సంకల్పాన్ని వేడుక జరుపు కుంటుంది.



దార రమణమ్మ చంద్రయ్యకు ఘన సన్మానం చేస్తున్న ప్రపంచ తెలుగు సాహిత కళ జాతర సభ్యులు

రమణమ్మ చంద్రయ్యలకు ప్రపంచ సాహితీ కళా జాతరలో జాతీయ పురస్కారం

యాచారం అక్టోబరు21,ప్రభాతవార్త : యాచారం మండలం తాడిపర్తి గ్రామానికి చెందిన తార రమణమ్మ చంద్రయ్యలకు ప్రపంచ తెలుగు సాహితీ కల పురస్కారం ఆదివారం అందుకున్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లి గూడెంలో జరిగిన ప్రపంచ తెలుగు సాహితి కళా జాతరలో గాయకురాలు జాతీయ పురస్కారం లభించింది.రమణమ్మ అంగన్ వాడీ టీచర్‌గా ఉంటూ ప్రాంతీయ భాషలో గ్రామీణ పాటలు పాడినందుకు పురస్కారాలు చేసినట్లు పేర్కొన్నారు.ఐఎస్ఓ గుర్తింపు కలిగిన సాహితి సంస్థ శ్రీశ్రీ కళావేదిక సీఈవో శ్రీ కత్తిమండ ప్రతాప్ ,అంతర్జాతీయ కన్వీనర్ ,హుండీ రమావతి దేవి,జాతీయ కన్వీనర్ హిస్టరీ భూషణం ఈ పురస్కా రాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో కళావేదిక రాష్ట్ర కార్యవర్గ సభ్యులం దరూ పాల్గొన్నారు.24 గంటల పాటు నాన్‌స్టాప్ వరల్డ్ రికార్డు సాధించిన ప్రపంచ తెలుగు కవి సమ్మేళనం సహితీ సదస్సు పుస్తక ఆవిష్కరణలు రంగస్థలం కళా ప్రదర్శన జానపద పాటలు నాటిక నాటకం నాట్యం వివిధ రంగాల సంప్రదాయ ప్రదర్శనలు కళాజాతరలో ప్రదర్శించారు.శశికళ వేదిక జాతీయ పురస్కారం రావడం గాయకురాలును గ్రామస్తులు బంధుమిత్రులు అభినందించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

కడ్తాల్,అక్టోబరు 21 ప్రభాతవార్త : పట్టణ కేంద్రంలోని 3వ వార్డుకు చెందిన గిన్నె చెన్నయ్య మృతి చెందిన కారణంగా వారి అకాల మృతికి చింతిస్తూ రూ.5 వేల ఆర్థిక సహాయం చేసి ధైర్యాన్నిస్తూ ఫొటోకు డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధితులు,కుటుంబ సభ్యులు ఎవరు అధైర్య పడవద్దని, ఏ ఆపద వచ్చినా నేను ఉన్నానంటూ కుటుంబ సభ్యులందరికి మనోధైర్యం చెబుతూ అన్ని రకాలుగా ఆదుకుంటామని అన్నారు. మీకు ఏ సమస్య వచ్చినా నేను కానీ మూ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందుబాటులో ఉంటారని, అలాగే మీ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండ ఎప్పటికీ ఉంటుందని, ప్రభుత్వ పరంగా కూడా అన్ని విధాలుగా ఆదుకుంటామని ధైర్యం ఇచ్చారు. అదేవిధంగా ప్రభుత్వ స్కీములను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సేవాదళ్ అధ్యక్షులు గురిగళ్ళ లక్ష్మయ్య, మాజీ వార్డు సభ్యులు మంకీ శ్రీను, రాయికంటి బిక్షపతి, మలే మల్లేష్, వరికుప్పల రాజు, గుర్రాల జంగయ్య, ఎర్రోళ్ల శ్రీకాంత్, కర్రోళ్ళ రమేష్, జంగయ్య, సురేష్, రాజు, బాబులు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

లబ్దిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కడ్తాల్, అక్టోబరు 21 ప్రభాతవార్త : పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం గొప్ప వరమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. పేదింటి ఆడపిల్లలు కలిగిన తల్లిదండ్రులు పడుతున్న కష్టాలను రూపుమాపేందుకు కళ్యాణలక్ష్మి, షాదీముబరక్ పథకాలతో ఎంతో లబ్ది చేకూరుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మండల కేంద్రంలో సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ముంతాజ్‌బేగం అధ్యక్షతన ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి మండల పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన 63 మంది లబ్దిదారులకు మంజూరైన పేదింటి ఆడపడుచులకు అధికారులు నాయకులతో కలిసి లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో తహసిల్దార్ ముంతాజ్ బేగం, ఎంపిడిఓ సుజాత, టిపిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాట నరసింహ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిచ్చనాయక్, హన్మనాయక్, గూడూరు భాస్కర్‌రెడ్డి, బిక్యనాయక్, చేగూరి వెంకటేష్, శేఖర్‌గౌడ్, జోహార్‌లాల్, శంకర్, అద్దాల రాములుగౌడ్, పోతుగంటి అశోక్, మలెమల్లేష్‌గౌడ్, రామకృష్ణ, శబ్బు, రామచంద్రినాయక్, హీరాసింగ్, నరేష్, పట్టణ,మండల పార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిని ఉపయోగించుకోండి : తహసీల్దార్

గుమ్మడిదల, అక్టోబరు 21 ప్రభాతవార్త: ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ గంగాభవాని కోరారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ గంగా భవాని మాట్లాడుతూ మండల పరిధిలోని అన్నిగ్రామాల ప్రజలు ఎలాంటి అవసరాలు ఉన్నా, వ్యవసాయ, హార్టికల్చర్, పశు సంబంధిత, ధరణి సమస్యలు, ఆరోగ్య సమస్యలు, గ్రామ పంచాయితీలలో ఉన్న ఎలాంటి సమస్యలకైనా, ముఖ్యంగా భూ సమస్యల పరిష్కారానికి సంబంధిత అన్ని శాఖల అధికారులు ప్రతి సోమవారం మండల తహశీల్దార్ కార్యాలయంలో ఉద యం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ప్రజావాణి కార్యక్రమంలో అందుబాటులో ఉంటారన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖలకు సంబంధించిన సమస్యలకుపరిష్కారం లభిస్తుందని, ప్రజలకు ఎలాంటి అవసరాలు ఉన్నా సంబంధిత పత్రాలను తీసుకొని ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉప తహశీల్దార్ కరుణాకర్ రావు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, పవన్, పోలీస్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

వెల్దుర్తి, అక్టోబరు 21 ప్రభాతవార్త: అడవి పందుల నుంచి రక్షణ కోసం పంట పొలానికి అమర్చిన విద్యుత్ వైర్ ప్రమాదవశాత్తు తగిలి రైతు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన సంఘటన మండలంలోని శయ్యంతరావుపేట గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. యశ్వంతరావుపేట గ్రామానికి చెందిన రాసపల్లి కిషన్ (32) అడవి పందుల రక్షణ కోసం పంట పొలానికి అమర్చిన విద్యుత్ వైర్ ప్రమాదవశాత్తు తగలడంతో విద్యుత్ షాక్‌తో అక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పిడుగు పాటుకు మహిళ మృతి

సిద్దిపేట రూరల్(తొగుట), అక్టోబరు 21, ప్రభాతవార్త : తొగుట మండల పరిధిలోని పెద్దమాసాన్‌పల్లిలో మహిళా పిడుగుపాటుకు మృతి చెందిన సంఘటన సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వడ్డెర కాలనీకి చెందిన బోదాసు లక్ష్మీ(45) భర్తతో కలిసి కులవృత్తి రాయి కొట్టడానికి వెళ్లినట్లు తెలిపారు. ఈ క్రమంలో సాయంత్రం వర్షం పడడంతో లక్ష్మీ చెట్టుకిందికి చేరుకుంది. అదే సమయంలో పిడుగు పడడంతో లక్ష్మీ అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. కొంత దూరంలో రాయిమీద కూర్చున్న భర్త షాక్ కొట్టి దూరంగా పడిపోయి నప్పటికి క్షేమంగా ఉన్నట్లు తెలిపారు.

మృతుడి కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

తలకొండపల్లి అక్టోబర్ 21, ప్రభాతవార్త రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం పెద్దూర్ తాండా గ్రామానికి చెందిన మూడావత్ నర్య అనారోగ్యంతో రాత్రి మృతి చెందింది. గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పలచారిటబుల్‌ట్రస్ట్ చైర్మన్ మాజీ మిషన్ భగీర్థ వైస్‌చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి 3000వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి దేవుని పడకల్ (పెద్దూర్) మూడావత్ రఘు నాయక్ మరియు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుమ్మరి శంకర్ మరియు పడకల్ మాజీ సర్పంచ్ మూడావత్ శంకర్ నాయక్ గ్రామ పెద్దలు కేతావత్ టీక్యి నాయక్ సేవ్యినాయక్ పాల్గొన్నారు.

రాంపూర్ గ్రామంలో..

తలకొండపల్లి అక్టోబర్ 21, ప్రభాతవార్త తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామానికి చెందిన డి శీనుగత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందాడు . ఈ విషయం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్‌రెడ్డి సానుభూతి తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు 3000 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ శ్యామ్ సుందర్‌రెడ్డి కాంగ్రెస్‌పార్టీ గ్రామ అధ్యక్షుడు కృష్ణారెడ్డి ఎన్నం శ్రావణ్‌కుమార్‌రెడ్డి మధు ప్రవీణ్‌రెడ్డి స్వామిగౌడ్ సంపంగి వెంకటేష్ తిక్కల శివ కాకి శివ తదితరులు పాల్గొన్నారు.

తలకొండపల్లిలో..

తలకొండపల్లి అక్టోబర్ 21, ప్రభాతవార్త రంగారెడ్డిజిల్లా కల్వకుర్తి తాలూకా తలకొండపల్లి లో ఈసారి వెంకటమ్మ మృతి చెందింది. నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్‌ట్రస్టు చైర్మన్ తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకట

ఉచితసేవలు సమాజానికి ఎంతో మేలు

-ఎస్సై బి. వెంకటేశ్

ఉచితకంటి పరీక్షశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎస్సై బి. వెంకటేశ్

ఆమనగల్లు, అక్టోబరు21, ప్రభాతవార్త:సమాజశ్రేయస్సు కొరకు స్వచ్ఛంధ సంస్థలు అందిస్తున్న ఉచిత సేవలు ఎంతో మేలు చేకూరు స్తాయని ఆమనగల్లు ఎస్సై బి.వెంకటేశ్ అన్నారు. స్వచ్ఛంధ సంస్థలు అందిస్తున్నసేవలను అర్హులైన ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.అంతర్జాతీయ స్థాయిలో లయన్స్‌క్లబ్ అందిస్తున్న సేవలు అభినందీనయం.అదర్శనీమయని ఆయనకొనియాడారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఉచిత కంటిపరీక్ష శిబిరం నిర్వహించారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్లు అధ్యక్షుడు పసుల లక్ష్మారెడ్డి అధ్యక్షతన జరిగిన శిబిరానికి స్థానిక ఎస్సై బి.వెంకటేశ్ ముఖ్యఅతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం కంటివైద్య నిపుణులు మెండేటి చంద్రశేఖర్‌గుప్త శిబిరానికి హాజరైన 45 మందికి ఉచితంగా కంటి పరీక్షలు చేశారు. అందులో 10 మందికి దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించి ఆపరేషన్‌కు సిఫారసు చేశారు. ఎనుగొండ పట్టణంలోని రాంరెడ్డి కంటి ఆసుపత్రిలో వీరికి ఉచితంగా కంటి పరీక్షలు చేయనున్నట్లు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, పీఆర్ఓ పాషతో కలిసి తెలిపారు. ఈసందర్భంగా ప్రారంభోత్సవ శిబిరంలోఎస్సైలయన్స్‌క్లబ్ సేవలపై ప్రశంసలు గుప్పించారు. దశాబ్దాలుగా లయన్స్‌క్లబ్ సమాజ శ్రేయస్సుకోసం పాటు పడడడం అభినందనీయ మని కొనియాడారు. లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ నటరాజయాదయ్య గుప్త, జిల్లా కోఆర్డినేటర్, కసిరెడ్డి రాంరెడ్డి, జిల్లా చైర్మన్ జూలూరి రమేశ్, గుజ్జరినర్సింహ్మా, కోశాధికారి దోనాదుల మహేశ్, ఎంగలి బాలకృష్ణ ఉన్నారు.

నూతన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

-జంగమ సమాజం అభివృద్ధి సాధించాలి

నూతన ఉపాధ్యాయులను సన్మానించిన సంఘం సభ్యులు

కొడంగల్,అక్టోబరు, 21ప్రభాతవార్త:కొడంగల్ జంగమ సమాజం నియోజకవర్గ కమిటీ అద్వర్యంలో ఇటీవల నూతనంగా ఉపాధ్యాయులుగా నియామకమైన వారితో పాటు పదోన్నతులు పొందిన వారిని ఘనంగా సన్మానించారు. నియోజకవర్గంలోని కోస్గీ ఇంద్రనీలేశ్వర ఆలయ ప్రాంగణంలో 2024 డీఎస్సీ ద్వారా ఎంపికైన నూతన ఉపాధ్యాయులకు అలాగే 2024లో పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులకు సన్మానం చేశారు.నూతన ఉపాధ్యాయులు గడ్డం ప్రియాంక(కొడంగల్)మఠం మల్లిఖార్జు స్వామి (హకీంపేట్‌పదోన్నతులు పొందిన బనలక్ష్మీ (చిట్లపల్లి ఎన్‌సరస్వ (రుద్రారం, ఎం. భారతి(చిన్ననందిగామ) ఉపాధ్యాయులకు జంగమ సమాజం కొడంగల్ నియోజకవర్గ గౌరవ అద్యక్షులు మల్లిఖారు ్జన స్వామి, అద్యక్షులు హంపయ్యస్వామి, ఉపాద్యక్షులు వినయ్ కుమార్ స్వావికోషాధికారి శ్రీశైలం, కార్యదర్శి ఎం.జగదీష్‌స్వావిజిల్లా కన్వీనర్ అమర లింగస్వామిలతో పాటు కార్యవర్గ సభ్యులు ఉపాధ్యాయులను సన్మానించారు.

పభుత్వం ఉచిత చేపపిల్లలను అందించాలి

దోమ,అక్టోబరు 21 ప్రభాతవార్త : మత్స్యకారులకు ప్రభుత్వం ఉచిత చేపపిల్లలను వెంటనే అందించాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మత్స్యసహకార సంఘం మాఈ డైరెక్టర్ బి.అనంతయ్య తెలిపారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ వర్షాకాలంలో అన్ని చేరువుల్లోకి పుష్కలంగా నీళ్ళువచ్చి చెరువులు నిండుకుండాల్లా ఉన్నాయని అన్నారు. చేపపిల్లలను ఖరీదుచేయాలంటే ఆంధ్రప్రదేశ్‌కు వెళ్ళి తీసుకురావడం జరుగుతుందని,లక్షలరూపాయలుఖర్చు అవుతుందనితెలిపారు. పేదవారు అయిన మత్స్యకారులకు ప్రభుత్వం ఉచిత చేపపిల్లలను అందిస్తే వాటినిపెద్దగా చేసుకొని చేపలుపట్టుకుంటు జీవనం సాగిస్తారని అన్నారు. గత ప్రభుత్వంలో ఉచిత చేపపిల్లల పంపిణీ కార్యక్రమము చేయడముతో మత్స్యకారులు ఎంతోసంతోషించారని అన్నారు.ఈ ప్రభుత్వం కూడ ఉచిత చేపపిల్లల పంపిణీ కార్యక్రమము వెంటనే చేపట్టాలని కోరారు.

మహిళలు సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి

కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి

కొడంగల్,అక్టోబరు 21ప్రభాతవార్త : మహిళా సంక్షేమానికి ప్రభుత్వం

సమావేశంలో మాట్లాడుతున్న కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి

అనేక సంక్షేమ పథకాలను మంజూరీ చేస్తున్నదని,ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు కృషిచేయాలనికడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో మండల మహిళా సమాఖ్య అద్యక్షురాలు అంజిలమ్మ అద్యక్షతన జరిగిన మహిళా సమాఖ్య సర్వసభ్య సమావేశానికి కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, తహశీల్దార్ విజయ్‌కుమార్,జిల్లా అడిషనల్ డిఆర్‌డి సరోజ, డిపి ఎంఐబి వీరయ్య,ఏపీఎం వెంకన్న తదితరులు హజరైయ్యారు.ఈ సందర్భంగా కడా ప్రత్యేకాధికారి మాట్లాడుతు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను మహిళాసంఘాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా తమ కుటుంబాలను పేదరికం నిర్మూలన నిర్మించుకోవాలని అన్నారు. అంతేగాకతమపిల్లలను ఉన్నత చదువులు చదివించుకోవాలని సూచించారు.

అలాగే ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు మెరుగు పరుచు కొని ఆర్థికంగా ఎదుగాలని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం అన్నిరకాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని, ప్రతిదాన్ని మీరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.సమావేశంలో సీసీలతో పాటు వివిధ గ్రామాలకు చెందిన మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

అపోహాలు వీడి రక్తదానానికి ముందుకు రండి

క్లబ్ అధ్యక్షుడు పసుల లక్ష్మారెడ్డి

ఆమనగల్లు, అక్టోబరు21, ప్రభాతవార్త: సమాజంలో రక్తదానం పట్ల నెలకొన్న అపోహాలు విడనాడి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని ఆమనగల్లు లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్లు అధ్యక్షుడు పసుల లక్ష్మారెడ్డి, ఆమనగల్లు పోలీస్‌స్టేషన్ ఎస్సై బి. వెంకటేశ్‌లు అన్నారు. ఆరోగ్యవంతులైన వ్యక్తులు ఎన్నిసార్లు రక్తదానంచేసినా కూడా ఎటువంటి సమస్యలు తలెత్తవని, అది ఇతరులకు ప్రయోజనకరంగానే ఉంటుందని వారు పేర్కొన్నారు. సోమవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురష్కరించుకుని ఆమనగల్లు పోలీస్ కార్యాలయం, లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్లు సంయుక్త ఆధ్వర్యంలో పోలీస్‌స్టేషన్ ఆవరణలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. హైదరాబాద్ నగరానికి చెందిన బెంజ్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది దాతల నుండి రక్తాన్ని సేకరించింది. ఆమనగల్లు ఎస్సై బి. వెంకటేశ్‌తో కలిసి క్లబ్ అధ్యక్షుడు పసుల లక్ష్మారెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం 25 మంది రక్తదాన శిబిరంలో పాల్గొని స్వచ్ఛంధగా రక్తాన్ని దానం చేశారు. ఈసంధర్భంగా ఎస్సై వెంకటేశ్, అధ్యక్షుడు లక్ష్మారెడ్డిలు మాట్లాడుతూ రక్తదానంతో ఆపదలో ఉన్న మరొకరి పునర్జన్మకు సాయపడుతుందన్నారు. రక్తదానం పట్ల సమాజంలో మరింత చైతన్యం తీసుకురావలసిన బాధ్యత స్వచ్ఛంధ సంస్థలు, యువజన సంఘాలపై ఉందన్నారు. ఆపద సమయంలో అవసరమైన రక్తం లభించక ఎందరో అభాగ్యులు అనేక అవస్థలు ఎదుర్కుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోగ్యవంతులైన ప్రతి మనిషి ఎన్నిసార్లు అయినా రక్తాన్ని దానం చేయవచ్చని సూచించారు. పోలీస్ అమర వీరుల సంస్మరణ



పోలీస్‌స్టేషన్ ఆవరణలో రక్తదానం నిర్వహిస్తున్న లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్లు, ఆమనగల్లు పోలీస్ కార్యాలయం

దినోత్సవం పురష్కరించుకుని ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి యువత నుండి విశేష స్పందన లభించిందని లయన్స్‌క్లబ్ పీఆర్ఓ ఎంఏ పాష ఒక ప్రకటనలో సంతోషం వ్యక్తం చేశారు. అంతకుముందు పోలీస్‌స్టేషన్ కార్యాలయం ఆవరణలో ఉన్న హన్మంతురెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి అమరవీరుల దినోత్సవం నివాళులు అర్పించారు. పోలీస్‌సిబ్బంది ఏఎస్ఐ యాదయ్య, బాల్‌రెడ్డి, లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ నటరాజ్‌యాదయ్యగుప్త, జిల్లా కోఆర్డినేటర్, కసిరెడ్డి రాంరెడ్డి, జిల్లా చైర్మన్ జూలూరి రమేశ్, గుజ్జరి నర్సింహ్మ, కోశాధికారి దోనాదుల మహేశ్, ఎంగలి బాలకృష్ణ ఉన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కార మార్గాలపై కరపత్రం విడుదల

- ఈ నెల 29న షాద్‌నగర్‌లో సెమినార్
- హాజరు కానున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కరపత్రాలను విడుదల చేస్తున్న వ్యవసాయ కార్మిక నేతలు

షాద్‌నగర్‌రూరల్, అక్టోబరు21, (ప్రభాతవార్త) : వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రజా సమస్యలు పరిషస్కార మార్గాలు అనే అంశంపై సోమవారం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య మాట్లాడుతూ... ఈ నెల 29న ప్రజా సమస్యల పరిష్కారం మార్గాలపై పట్టణంలోని యూనివర్సల్ మిని హాల్‌లో సెమినార్ నిర్వహించడం జరుగుతుందని, ఈ సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరు కానున్నట్లు వారు పేర్కొన్నారు. ప్రజలకు అనేకసమస్యలు ఉన్నాయని, ముఖ్యంగా డబుల్ బేడ్ రూం ఇండ్లు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, మహిళలకు 2500 నగదు తదితర సమస్యల పరిష్కరం కోసం రాష్ట్ర ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న ఉపాధి సమస్యల పెండింగ్ బిల్లులతో పాటు 2 లక్షల 61వేల కోట్ల రూపాయలు కేటాయించి రోజు కూలీ 600గా మార్చి 200 రోజుల పనులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనులకు సంబంధించిన పనిముట్లు ఇవ్వాలని ఈ సెమినార్‌లో డిమాండ్ చేయనున్నట్లు వారు తెలిపారు. ప్రజల సమస్యలపై నిర్వహించే ఈ సెమినార్‌కు పేద ప్రజలు, వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు టంగుటూరి నర్సింహ్మారెడ్డి, సీపీఐచౌదరిగూడ మండల కార్యదర్శి జి.వెంకటేష్, సీపీఐ కొందుర్గు మండల కార్యదర్శి బి. నర్సింహ్మ, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ నాయకులు రమేష్‌యాదవ్, కె.రాజునాయక్, ఎం.కృష్ణ, రమేష్, శ్రీను పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్ళులాంటివి

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లులో కళ్యాణలక్ష్మిచెక్కులను పంపిణి చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి

ఆమనగల్లు, అక్టోబరు21, ప్రభాతవార్త: తెలంగాణ పునర్‌నిర్మాణమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రేస్ ప్రభుత్వం పనిచేస్తుందని అధికార పార్టీ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు రాష్ట్ర కాంగ్రేస్ సర్కారుకు రెండు కళ్ళు లాంటివని వాటిని సమర్థవంతంగా అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలనసాగిస్తున్నారని కొనియాడారు. ఆమనగల్లు పట్టణంలో సోమవారం తహశీల్దార్ సిహెచ్. లలిత అధ్యక్షతన జరిగిన కళ్యాణలక్ష్మి చెక్కులపంపిణి కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మున్సిపాలిటీ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్యలతో కలిసిలబ్ధి దారులకు పంపిణి చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రేస్ సర్కారు బంగారు తెలంగాణ సాధన ధ్యేయంగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత నిస్తూ ప్రజాపాలన సాగిస్తుందన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, ఉచిత కరంటు సరఫరా, సబ్సిడీ సిలిండర్‌వంటి సాహసోపేతమైన పథకాలను అమలు చేస్తూ ప్రజల మనస్సులను గెలుచుకుందన్నారు. సంక్షేమంతోపాటు ఉద్యోగ కల్పన, రహదారులు, ప్రాజెక్టుల నిర్మాణాలు, ఫోర్తుసిటీ, ట్రిబుల్ ఆర్ వంటి పథ కాలను అమలు పరుస్తుందన్నారు.ఎంపీడీఓ కుసుమమాధురి, టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు చెక్కాల లక్ష్మణ్, దుడ్డు కృష్ణయాదవ్, బైకనియాదమ్మశ్రీశైలంయాదవ్, కాంగ్రేసిపార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు తెల్గమళ్ళ జగన్, బిచ్యనాయక్, బిక్యనాయక్, వస్పుల మానయ్య, వస్పుల శ్రీశైలం, మెకానిక్‌బాబా, ఫరీద్, కృష్ణనాయక్, ఖాదర్ ఖాద్రి, సభావట్ శ్రీను,విజయ్, వెంకటయ్య,డి. మహేశ్, ఉన్నారు.

చాకలిపల్లి గ్రామంలో రిఫ్రిజిరేటర్ పేలి ఇంటి దగ్ధమైన దృశ్యం

రిఫ్రిజిరేటర్ పేలి ఇంటికి నిప్పు

చౌడపూర్ అక్టోబరు21,ప్రభాతవార్త : చౌడపూర్ మండల పరిధిలోని చాకలిపల్లి గ్రామంలో చెంచుచెన్నయ్య ఇంట్లో గత నెలలో కొన్న రిఫ్రిజిరేటర్ పేలి,ఇంటికి నిప్పు అంటుకుంది.రిఫ్రిజిరేటర్ పేలడంతో ఇంటి పైకప్పుకు నిప్పు అంటుకొని మండల చెలరేగడంతఓ స్థానికులు మంటలను ఆర్పారు. అదృష్టవశాత్తు ఎలాంటా ప్రాణనష్టం జరగలేదు.రిఫ్రిజిరేటర్ పేలడంతో చాకలపల్లి గ్రామస్తులు భయభ్రాంతులకు గురయ్యారు.

శ్రీరంగవరం గ్రామ మాదిగ మహావీర్ సంఘం నూతనకమిటీ

శ్రీరంగవరం గ్రామమాదిగ మహావీర్ సంఘం నూతన కమిటీ సభ్యులు

**మేడ్చల్, అక్టోబరు 21, ప్రభాతవార్త ఃఃః